



EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
11-04-2025
పేజీలు: 02




# ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ఢిల్లీ క్యాపిటల్స్

ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అజేయ ప్రస్థానం కొనసాగుతున్నది. గురువారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై ఘన విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (20 బంతుల్లో 37 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆ జట్టును ఆదుకున్నారు. కుల్‌దీప్ యాదవ్ (2/17), విప్రాజ్ నిగమ్ (2/18) బెంగళూరును కట్టడిచేశారు. అనంతరం ఛేదనలో ఢిల్లీ ఆరంభంలోనే తడబాటుకు లోనై వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా కేఎల్ రాహుల్ ( 53 బంతుల్లో 93 నాటౌట్, 7ఫోర్లు, 6సిక్స్‌లు) రాణించడంతో లక్ష్యాన్ని 17.5 ఓవర్లలో ఛేదించింది. స్టబ్స్(38) నాటౌట్‌గా నిలిచాడు. భువనేశ్వర్(2/26)కు రెండు వికెట్లు దక్కాయి. రాహుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

ఇద్దరి మెరుపులతో..

ఆరంభంలో సాల్ట్, ఆఖర్లో డేవిడ్ మెరుపులు లేకుంటే బెంగళూరు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. ఇన్నింగ్స్‌ను ఆరంభించిన వేగం చూస్తే మరో భారీ స్కోరు తప్పదేమో అనిపించింది. అక్షర్ రెండో ఓవర్లో కోహ్లీ బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుడితే అదే ఓవర్లో సాల్ట్.. 6, 4తో బాదుడుకు గేట్లెత్తాడు. స్టార్క్ 3వ ఓవర్ అయితే వార్ వన్ సైడే. ఆ ఓవర్లో సాల్ట్.. 6, 4, 4, 6, 4తో రెచ్చిపోవడంతో స్టార్క్‌ను ఆటాడుకున్నాడు. నోబాల్ బౌండరీతో కలుపుకుని స్టార్క్ ఓవర్లో ఏకంగా 30 పరుగులు వచ్చి చేరడంతో ఆర్‌సీబీ 3 ఓవర్లలోనే 53 పరుగులు చేసింది. ఐపీఎల్‌లో ఇంత తక్కువ వ్యవధిలో ఫిఫ్టీ రన్స్ మార్కును అందుకోవడం బెంగళూరుకు ఇది రెండోసారి (మొదటిది 2011లో కొచ్చి టస్కర్స్‌పై). అయితే అక్షర్ 4 ఓవర్లో అనవసరపు పరుగుకు యత్నించిన సాల్ట్.. రనౌట్‌గా వెనుదిరిగాడు. అక్కడ్నుంచి ఆర్‌సీబీ గాడి తప్పింది. పడిక్కల్ (1).. ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో అక్షర్‌కు క్యాచ్ ఇవ్వగా విప్రాజ్ 7వ ఓవర్లో కోహ్లీ.. స్టార్క్ చేతికి చిక్కాడు. ఢిల్లీ స్పిన్నర్లు కుల్‌దీప్, విప్రాజ్.. బెంగళూరును కట్టడిచేసి కీలక వికెట్లు పడగొట్టారు. లివింగ్‌స్టన్ (4), జితేశ్ (3)తో పాటు సారథి రజత్ పటీదార్ (25) కూడా నిరాశపరిచాడు. 15వ ఓవర్లో క్రీజులోకి వచ్చిన డేవిడ్.. తొలి 8 బంతుల్లో చేసినవి 4 పరుగులే. కానీ అక్షర్ 19వ ఓవర్లో 6, 4, 6తో రెచ్చిపోయిన అతడు.. ముకేశ్ వేసిన చివరి ఓవర్లోనూ రెండు సిక్సర్లు, ఓ బౌండరీతో 19 పరుగులు రాబట్టడంతో బెంగళూరు పోరాడగలిగే స్కోరును సాధించింది.

క్యాపిటల్స్ తడబాటు

స్వల్ప ఛేదనలో క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబాటుకు లోనైంది. వరుస ఓవర్లలో ఆ జట్టు కీలక వికెట్లను కోల్పోయి ఛేదనను పీకలమీదకు తెచ్చుకుంది. ధయాల్ రెండో ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన డుప్లెసిస్ (2) మిడాఫ్‌లో పటీదార్‌కు క్యాచ్ ఇచ్చాడు. భువనేశ్వర్ వేసిన మరుసటి ఓవర్లో జేక్ ఫ్రేసర్ (7) సైతం అతడినే అనుసరించాడు. 5వ ఓవర్లో భువీ.. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అభిషేక్ పొరెల్ (7)నూ పెవిలియన్‌కు పంపాడు. కెప్టెన్ అక్షర్ (15) సైతం సుయాశ్ శర్మ 9వ ఓవర్లో లాంగాఫ్‌లో డేవిడ్ చేతికి చిక్కడంతో 58 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయింది.



## తులం బంగారం రూ.93,390

బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు నిన్నటి నుంచి రికార్డ్ సృష్టిస్తోంది. రూ.89 వేల వరకు వెళ్లిన తులం బంగారం ధర.. నిన్న ఉదయం ఏకంగా రూ.3000 వరకు ఎగాకి రూ.93,000 వరకు చేరుకుంది. ఇప్పడు కూడా అదే రేంజ్‌లో కొనసాగుతోంది. నిన్నటి నుంచి భారీగా పెరుగూనే ఉంది. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.93,390 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పడు మారుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. కానీ కొందరేమో రూ.56 వేలకు దిగి వస్తుందని చెబుతుండగా, మరి కొంత మంది నిపుణులు లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.




## మార్క్ శంకర్.. ఇంటికొచ్చేశాడు

సింగపూర్ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన రోజున చేతులకి, కాళ్లకి గాయాలు కావడంతో పాటు పొగ ఊపిరి తిత్తుల్లోకి చేరడంతో శ్వాస పీల్చుకోవడానికి మార్క్ శంకర్ కాస్త ఇబ్బంది పడ్డాడు. అయితే మార్క్ శంకర్‌కి జరిగిన ఈ ప్రమాదం గురించి తెలుసుకొని పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా చాలా కంగారు పడ్డారు. పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి దంపతులు హుటాహుటిన సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులని అడిగి తెలుసుకున్నారు. మార్క్ శంకర్ ఊపిరి తిత్తుల్లోకి చేరిన పొగను..బ్రాంకోస్కోప్ ద్వారా బయటకు పంపేసినట్లుగా తెలుస్తుండగా, ప్రస్తుతం మార్క్ శంకర్ క్షేమంగా ఉన్నాడని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా



కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే ఉంటాడు అని చిరంజీవి తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. ఈ విషయం తెలిసాక పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆ దేవుడి దయ వలన మార్క్ శంకర్ త్వరగానే కోలుకున్నాడని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## అంగన్‌వాడీలు ఆదర్శంగా నిలవాలి

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలందించడంతోపాటు పరిశుభ్రత, పౌష్టికాహారంలో తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికే ఆదర్శంగా నిలవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గురువారం ఆమె సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్రం రాష్ట్రాలకు గ్రేడింగ్‌లు ఇచ్చిన విధంగా రాష్ట్రం జిల్లాలకు గ్రేడింగ్‌లు ఇచ్చే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే, అందుకు బాధ్యులైన వారిని బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించారు. అంగన్‌వాడీ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు. కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ కాంతివెస్లీ పాల్గొన్నారు.

## చాలా హాట్‌గా కృష్ణ ష్రాఫ్

కృష్ణ ష్రాఫ్ తన తాజా చిత్రాలను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది, దీనిలో ఆమె చాలా హాట్‌గా కనిపిస్తోంది.కృష్ణ ష్రాఫ్ గాగుల్స్ ధరించి ఉంది, ఇది ఆమెను చాలా అందంగా చూపిస్తుంది.ఈ చిత్రంలో కృష్ణ ష్రాఫ్ చాలా అందంగా కనిపిస్తోంది. అతని చిత్రాలు చాలా ఇష్టపడుతున్నాయి.కృష్ణ ష్రాఫ్ ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఆమె తరచుగా తన బోల్డ్ మరియు హాట్ చిత్రాలను పోస్ట్ చేస్తుంది, ఇది ఆమె అభిమానులకు చాలా ఇష్టం.కృష్ణ ష్రాఫ్ ప్రస్తుతం మాల్దీవుల్లో సెలవులను ఆస్వాదిస్తున్నారు. ఇంతలో, ఆమె తన అభిమానులతో కలిసి ఉన్న చిత్రాలను పోస్ట్ చేస్తూనే ఉంది.అభిమానులు కూడా కృష్ణ ష్రాఫ్ ప్రతి లుక్‌ని ఇష్టపడతారు. కృష్ణుడి ఈ ఆకర్షణీయమైన చిత్రాలపై అభిమానులు హృదయ ఎమోజీలను పోస్ట్ చేస్తున్నారు.

## సీఎం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. రేవంత్ పేరు మరచిన మరో ఎమ్మెల్యే!

ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి అధికార పగ్గాలు చేపట్టి దాదాపు 16 నెలలు అవుతున్నది. కానీ ఇప్పటికీ చాలామందికి ఆయన పేరు గుర్తుండటం లేదు. గత 16 నెలల్లో అనేకమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, చివరికి కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం వేదికలపై రేవంత్‌రెడ్డి పేరు మరిచిపోయారు. ఆయనకు బదులుగా వేరొకరిని ముఖ్యమంత్రిగా పేర్కొన్న ఘటనలు అనేకం. తాజాగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒకరు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరుకు బదులుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరు చెప్పారు. ఈ వీడియో ఇప్పడు నెట్టింట వైరల్‌గా మారింది.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఎస్సీ వర్గీకరణపై గాంధీభవన్‌లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని చాలా కాన్ఫిడెంట్‌గా పలికారు. మాదిగలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ఒక్కటే అని.. రాహుల్‌గాంధీ ఆదేశాలతో సీఎం ఉత్తమ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కలు ఎస్సీ రిజర్వేషన్లు చేశారని, వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఇటీవల సినీ నటుడు అల్లు అర్జున్, అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో, పలువురు సెలబ్రిటీలు, సొంత పార్టీ నేతలు సైతం సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును మరిచిపోయారు. ఇక తాజాగా సీఎం పేరును తప్పుగా పలికిన ఎమ్మెల్యే మందుల సామేలు తన తప్పును సరిచేసుకోకపోవడం కొసమెరుపు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# జాట్ రివ్యూ



బాలీవుడ్ యాక్షన్ హీరో సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో రణ్‌దీప్ హుడా విలన్‌గా నటించిన లేటెస్ట్ చిత్రం 'జాట్' నేడు థియేటర్లలో రిలీజ్ అయ్యింది. టాలీవుడ్ దర్శకుడు గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేసిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో ఈ రివ్యూలో చూద్దాం. శ్రీలంక నుంచి పారిపోయి వచ్చిన కూలీ రణతుంగ(రణ్‌దీప్ హుడా), అతని తమ్ముళ్లతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని మోటుపల్లిలో పవర్‌ఫుల్ రౌడీగా ఎదుగుతాడు. అతడు, తన తమ్ముళ్లు చేసే అకృత్యాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. అనుకోని విధంగా ఈ గ్రామంలోకి వచ్చిన బల్బీర్ ప్రతాప్ సింగ్(సన్నీ డియోల్) వారిని ఎదిరిస్తాడు. ఇంతకీ వారితో ప్రతాప్ సింగ్‌కు గొడువ ఎందుకు వచ్చింది..? వారిని ఎదురించే క్రమంలో అతనికి ఎలాంటి నిజాలు తెలుస్తాయి..? రణతుంగ నుంచి ప్రతాప్ సింగ్ ఎవరిని కాపాడాలని ప్రయత్నిస్తాడు..? ఇంతకీ రణతుంగా, ప్రతాప్ సింగ్‌ల ఫ్లాష్‌బ్యాక్ ఏమిటి..? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. దర్శకుడు గోపీచంద్ మలినేని బాలీవుడ్‌లో తన తొలి ప్రయత్నంగా తెరకెక్కించిన ఈ సినిమా సన్నీ డియోల్ అభిమానులతో పాటు మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కథ రొటీన్ అయినప్పటికీ, తనకు ఎంతగానో కలిసొచ్చిన మూవీ టేకింగ్‌తో గోపీచంద్ మలినేని ఆకట్టుకుంటాడు. ఇక కథలోని ఫస్టాఫ్ ప్రేక్షకులకు మాస్ ఫీస్ట్‌గా పలు యాక్షన్ సీక్వెన్స్‌లతో తీర్చి దిద్దుతాడు. సన్నీ డియోల్‌ను మరోసారి పర్ఫెక్ట్ మాస్ హీరోగా ప్రెజెంట్ చేసిన తీరు చాలా బాగుంది. అతని పంచ్ పవర్‌తో యాక్షన్ సీక్వెన్స్‌లను ఎలివేట్ చేసిన విధానం మాస్ ఆడియెన్స్‌కు నచ్చుతుంది. ఫస్టాఫ్‌లో స్క్రీన్ ప్లే ఏమాత్రం ల్యాగ్ లేకుండా వెళ్లడంతో సినిమాలోని సెకండాఫ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి క్రియేట్ అవుతుంది. అటు విలన్ పాత్రలో రణ్‌దీప్ హుడా కూడా సాలిడ్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. విలనిజాన్ని తనదైన శైలిలో పండించాడు. హీరో విలన్‌ను ఢీకొనే సీన్స్‌ను చక్కగా ప్రెజెంట్ చేశారు. ఇక ప్రీ-క్లైమాక్స్, క్లైమాక్స్ సీక్వెన్స్‌లు కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటాయి. ఈ సినిమాను హీరో, విలన్ తమ భుజాలపై వేసుకుని ముందుకు తీసుకెళ్లారని చెప్పాలి. థమన్ మరోసారి తన బీజీఎంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటాడు. మాస్ సినిమా అయినప్పటికీ ఇందులో ఓ చక్కటి కథ ఉండి ఉంటే దీని రిజల్ట్ వేరేలా ఉండేది. గోపీచంద్ మలినేని ఎంచుకున్న కథ రొటీన్ అయినా, దానికి కావాల్సిన ఎమోషన్స్ పండించలేకపోయాడు. కేవలం యాక్షన్ పైనే ఆయన ఫోకస్ పెట్టినట్టు అనిపిస్తుంది. కామన్ ఆడియెన్స్‌కు ఈ హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు పెద్దగా నచ్చకపోవచ్చు. ఓ చిన్న కారణంతో కథను ముందుకు తీసుకెళ్లడం కొంతమేర మెప్పించలేదు. సెకండాఫ్‌లోని కొన్ని సీన్స్ స్లోగా సాగుతాయి. ఇక ఈ సినిమాలో మెజారిటీగా తెలుగు స్టార్స్ ఉండటంతో వారి హిందీ డైలాగ్ డెలివరీ కూడా ఆకట్టుకోదు. ముఖ్యంగా అజయ్ ఘోష్ హిందీ డైలాగ్స్ వేరొకరితో చెప్పించి ఉంటే బాగుండేది అనిపిస్తుంది. థమన్ బీజీఎం బాగున్నా దాని లౌడ్‌నెస్ కారణంగా ప్రేక్షకులకు చిరాకు కలుగుతుంది. చాలా సీన్స్ మనకు ఇదివరకే వేరే సినిమాల్లో చూసినట్లు గా అనిపిస్తాయి. విలన్ పాత్రను ఇంకా పవర్‌ఫుల్‌గా చూపించాల్సింది. రెజీనా పాత్రకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని అనిపిస్తుంది. దర్శకుడు గోపీచంద్ మలినేని ఎంచుకున్న కథ రొటీన్. అయినా, దాన్ని తనదైన టేకింగ్‌తో పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మలిచాడు. ఇక ఆయన హీరోను ఎలివేట్ చేసే సీన్స్ చక్కగా ప్రెజెంట్ చేశారు. స్క్రీన్‌ప్లే విషయంలోనూ ఆయన మరికాస్త ఫోకస్ పెట్టాల్సింది. ఇక థమన్ ఎప్పటిలాగే తన బీజీఎంతో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. కానీ, లౌడ్‌నెస్ ఎక్కువగా ఉండటం మైనస్. సినిమాటోగ్రఫీ వర్క్ ఫర్వాలేదనిపిస్తుంది. ఎడిటింగ్ వర్క్ ఇంకాస్త బెటర్‌గా ఉండాల్సింది. సెకండాఫ్‌లోని కొన్ని సీన్స్ ల్యాగ్ అనిపిస్తాయి. నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి. యాక్షన్ సీక్వెన్స్‌ల భారీతనంలో మనకు అది స్పష్టంగా కనిపిస్తుంది. ఓవరాల్‌గా చూస్తే.. 'జాట్' సినిమాతో దర్శకుడు గోపీచంద్ మలినేని మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేందుకు చేసిన ప్రయత్నం కొంతవరకు వర్కౌట్ అయ్యింది. హీరో నుంచి వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను మెప్పిస్తాయి. రణ్‌దీప్ హుడా కూడా తన విలనిజంతో మెప్పిస్తాడు. కానీ, ఔట్‌డేటెడ్ కథ, సెకండాఫ్‌లోని ల్యాగ్ సీన్స్, సాంగ్స్ పెద్దగా ఆకట్టుకోక పోవడం వంటి అంశాలు మైనస్. యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారు ఈ సినిమాను ఓసారి ట్రై చేయవచ్చు.




# చెన్నై కెప్టెన్‌గా ధోని


ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ వరుస పరాజయాలతో సతమతం అవుతోంది. ఈ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అనూహ్యంగా మెగా టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అతడు ఈ సీజన్ మొత్తానికి దూరం కానున్నాడు. ఈ నేపథ్యంలో ఎంఎస్ ధోనీ చెన్నై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అనుభవజ్ఞుడైన మహీ భాయ్ సారథ్యంలో చెన్నై జట్టు ఇక జరగనున్న మ్యాచ్ లకు బరిలోకి దిగనుంది. అయితే మోచేతి గాయంతో బాధ పడుతున్న కెప్టెన్ రుతురాజ్ 18వ సీజన్ నుంచి వైదొలుగుతున్నట్టు హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశారు. మరి ఇప్పుడు ధోని కెప్టెన్సీ తీసుకున్న తర్వాత అయినా సీఎస్‌కే జాతకం మారుతుందో లేదో చూడాలి. అయితే.. ఉన్నపళంగా రుతురాజ్ గాయపడటం కూడా అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఇలాగే రవీంద్ర జడేజాకు కెప్టెన్సీ ఇచ్చి.. సీఎస్‌కే వరుసగా ఓడిపోతున్న క్రమంలో అతన్ని తప్పించి.. మళ్లీ ధోనినే కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఉండటంతో.. సేమ్ సీన్ రిపీట్ అయిందా? నిజంగానే రుతురాజ్ గాయపడ్డాడా? లేదా అతన్ని బలవంతంగా తప్పించారా? అనే డౌట్స్ క్రికెట్ అభిమానుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.




# ఓటీటీలోకి వచ్చేసిన కోర్ట్, ఛావా

ఓటీటీ సినీప్రియులకు ఈ వారం పండగే పండగ. ఇన్నాళ్లు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన సినిమాలు ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ కు సిద్ధమయ్యాయి. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో హిట్ అయిన చిత్రాలను ఇప్పుడు అడియన్స్ ముందుకు వచ్చాయి. ఈ శుక్రవారం అడియన్స్ ముందుకు తెలుగులో సూపర్ హిట్ అయిన కోర్ట్, ఛావా చిత్రాలు వచ్చేశాయి. మరీ ఏ సినిమా ఎక్కడ చూడొచ్చు అనే విషయాలు తెలుసుకుందామా. ఈ ఏడాది తెలుగులో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సినిమా కోర్ట్. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు ఈ సినిమా ఏప్రిల్ 11 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చేసింది. గత అర్ధరాత్రి నుంచి ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతుంది.ఛావా.. బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా జంటగా నటించిన లేటేస్ట్ హిట్ మూవీ ఛావా. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ముఖ్యంగా ఇందులో తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు విక్కీ కౌశల్. ఈ సినిమాలోని క్లైమాక్స్ సీన్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. గత అర్ధరాత్రి నుంచి ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చేసింది. ఈ సినిమాతోతోపాటు తెలుగు క్రైమ్ థ్రిల్లర్ మూవీ షణ్ముఖ సైతం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇందులో ఆది సాయి కుమార్, అవికా గోర్ జంటగా నటించారు. అలాగే తమిళంలో వచ్చిన కామెడీ మూవీ పెరుసు సినిమా ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో నాలుగేళ్ల కిందట వచ్చిన చోరీ సినిమాకు సీక్వెల్ గా వచ్చిన చోరీ 2 సినిమా ఇప్పుడు అందులోబాటులోకి వచ్చింది.



# సోనాలి రౌత్ అందాల విందు

బాలీవుడ్ గ్లామరస్ నటి సోనాలి రౌత్ తన ధైర్యం కారణంగా సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించింది. సోనాలి రౌత్ తన హాట్ ఫోటోలతో అభిమానులను పిచ్చెక్కిస్తోంది.'బిగ్ బాస్' రియాలిటీ షో సీజన్ 8 నుంచి వెలుగులోకి వచ్చిన సోనాలి రౌత్, తరచుగా తన చిత్రాలతో ఇంటర్నెట్ ఉష్ణోగ్రతను పెంచుతుంది.సోనాలి రౌత్ తరచుగా బోల్డ్ ఫోటోషూట్‌లు చేస్తుంది, ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే చిత్రాలు సంచలనం సృష్టిస్తాయి. క్యాలెండర్ గర్ల్ సోనాలి రౌత్ సోషల్ మీడియాలో బాగా పాపులర్. తన ఆకర్షణీయమైన అవతారంతో అభిమానుల హృదయాలను వేగంగా కొట్టుకునేలా చేస్తుంది సోనాలి. ఇటీవల, నటి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ఒక అందమైన చిత్రాన్ని పంచుకుంది. నటి యొక్క ఈ బోల్డ్ చిత్రాన్ని చూసిన తర్వాత వినియోగదారులు పిచ్చివాళ్ళవుతున్నారు.సోనాలి సోషల్ మీడియా ఖాతా బోల్డ్ చిత్రాలతో నిండి ఉంది. ఇటీవల, నటి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ఒక అందమైన చిత్రాన్ని పంచుకుంది. అభిమానులు కామెంట్ బాక్స్ పై ఫైర్ ఎమోజీల వర్షం కురిపిస్తున్నారు.

# విడుదలైన 8 గంటల్లోనే అజిత్ మూవీ హెచ్ డీ ప్రింట్ లీక్

సినిమా ఇండస్ట్రీకి లీకుల బెడద, పైరసీ పెనుభూతాలుగా మారాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా ఏదో రకంగా మూవీ ఇంటర్నెట్‌లోకి వచ్చేస్తుంది. ఆన్‌లైన్‌లో సినిమాను లీక్ చేయకూడదని చిత్రబృందం కోర్టుకు వెళ్లినా, కొత్త సినిమాల లీకేజ్‌లు యదేచ్ఛగా సాగుతున్నాయి. తక్కువ బడ్జెట్‌తో తీసే సినిమాలు కాస్త లేట్‌గా ఇంటర్నెట్‌లోకి వస్తున్నా, పెద్ద హీరోల సినిమాలు మాత్రం రిలీజైన కొద్ది గంటలలోనే ఇంటర్నెట్ లోకి వస్తుండడం అందరికి షాకింగ్‌గా మారింది. ఇలా లీక్ కావడం వలన కోట్లు పెట్టుబడి పెట్టి సినిమాలు తీసే సంస్థలు వసూళ్ల పరంగా అనేక సమస్యలని ఎదుర్కొంటున్నారు. తాజాగా అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా విడుదలైన 8 గంటల్లోనే ఇంటర్నెట్‌లోకి వచ్చేసింది





# పూరి-సేతుపతి మూవీలో టబు

టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ప్రస్తుతం తన నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఆయన తన నెక్స్ట్ చిత్రాన్ని తమిళ వర్సెటైల్ యాక్టర్ విజయ్ సేతుపతితో చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. విజయ్ సేతుపతి లాంటి స్టార్‌తో పూరి ఎలాంటి సినిమాను తెరకెక్కిస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌లో రాబోయే చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ను రివీల్ చేశారు. ఈ సినిమాలో నటి టబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అనౌన్స్ చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర ఆమెలాగే డైనమిక్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. దీంతో ఆమె పాత్రపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాను పూరి మార్క్ డైలాగ్స్‌తో తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నాడట. ఇక ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్, చార్మి సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# కేఎఫ్‌సీ టూత్‌పేస్ట్!

కేఎఫ్‌సీ ఫ్రైడ్ చికెన్ గురించి విన్నాం.. ఈ కేఎఫ్‌సీ టూత్‌పేస్ట్ ఏంటి అనుకుంటున్నారా? మీరు విన్నది నిజమే. ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్ చైన్ కేఎఫ్‌సీ ఆస్ట్రేలియన్ డెంటల్ కేర్ కంపెనీ హిస్మైల్‌తో కలిసి ఫ్రైడ్ చికెన్ ఫ్లేవర్‌తో ఓ టూత్‌పేస్ట్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్వల్ప కాలంపాటు మాత్రమే అందుబాటులో ఉండే ఈ టూత్‌పేస్ట్ అమ్మకాలు పూర్తయిపోయాయి. 11 హెర్బ్స్ అండ్ స్పైసెస్ ప్రేరణతో దీనిని తయారు చేశారు. ఈ రెండు కంపెనీలు ఇచ్చిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, 'ఇది ప్రాంక్ కాదు. ఇదిగో, ఇది అత్యంత రుచికరమైనది' అని పేర్కొన్నాయి. ఈ టూత్‌పేస్ట్ ధర రూ.1,123. దీనిని హిస్మైల్ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే కొనవచ్చు. మంగళవారం వీటి అమ్మకాలు పూర్తయ్యాయి. కేఎఫ్‌సీ టూత్‌బ్రష్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ధర సుమారు రూ.5,097.

